క్లుప్తంగా

నేడు 'జగనన్న సురక్ష'

రొద్దం: మండల కేంద్రంలోని సచివాలయం –3లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారన్నారు.

బ్యాడనూరు అధ్యక్షుడిగా గంగాధరప్ప



నూతన అధ్యక్షుడిని అభినందిస్తున్న దృశ్యం

పావగడ: తాలూకాలోని బ్యాడనూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా గుండార్లహళ్లి గంగాధరప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం తో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిణి తహసీల్దార్ కేఆర్ సుజాత అధికారికంగా ప్రకటించారు. పీడీఓ దాదులూరప్ప, సభ్యులు తిప్పేస్వామి, శృతి పాల్గొన్నారు.

కలకలం రేపిన 'కుక్క కళేబరం'



పెనుకొండ రూరల్: కియా పరిశ్రమ ఎదురుగా ఉన్న ట్రైనింగ్ సెంటర్ పరిసరాల్లో గురువారం కుక్క కళేబరం కలకలం రేపింది. దుర్వాసన రావడంతో కియా పరిశ్రమ కార్మికులు దగ్గరికి వెళ్లి పరిశీలించే ప్రయత్నం చేశారు. అయితే సంచి, ఫ్లెక్సీ కవర్లో చుట్టినట్లు ఉండటంతో మనిషి మృతదేహం అయ్యి ఉండొచ్చనే అనుమానం వచ్చింది. విషయం తెలుసుకున్న కియా పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంచిని పరిశీలించి కుక్క కళేబరంగా నిర్ధారించడంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు.

రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



మొక్క నాటుతున్న దృశ్యం

హిందూపురం టౌన్: స్థానిక రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం స్థానిక రోటరీ క్లబ్‌లో ఆ క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ చిన్నపరెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ రంగరావు, సత్యసాయి జోన్ అసిస్టెంట్ గవర్నర్ తిమ్మారెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. రోటరీ క్లబ్ హిందూపురం అధ్యక్షుడిగా గిరిధర్ టికారే, కార్యదర్శిగా కళ్యాణ్‌కుమార్ ఎన్నికయ్యారు. అలాగే ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలిగా భువనేశ్వరి, కార్యదర్శిగా శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నింకంపల్లి రోడ్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ నాగేంద్రబాబుతో కలిసి మొక్కలను నాటారు. మాజీ అధ్యక్షుడు సుమంత్, వరదరాజు, రామచంద్రారెడ్డి, ఆదినారాయణ, ప్రకాష్ పాల్గొన్నారు.

మల్బరీ తోటల పరిశీలన

సోమందేపల్లి: జూలకుంట లో గురువారం మల్బరీ తోటలను సెరికల్చర్ అధికారులు పరిశీలించారు. అనంతరం వైఎస్సార్ పట్టుబడి శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు భరోసా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా.ఇబ్రహీం బాషా మాట్లాడారు. రైతులు మల్బరీ సాగులో నూతన పద్ధతులు పాటిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. సెరికల్చర్ ఏడీ రత్నం పాల్గొన్నారు.

హిందూపురం అర్బన్: పట్టుబడి కార్యక్రమం గురువారం హిందూపురం మండలం బేవనహళ్లిలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు పట్టు రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రైతులకు సైంటిస్ట్ శీతారాములు అవగాహన కల్పించారు.

యువకుడి ఆత్మహత్య



మంజునాథ్(ఫైల్)

పావగడ: పట్టణంలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు..వైఎన్ హొసకోటకు చెందిన మంజునాథ్(22) బెస్కాంలో అసిస్టెంట్ జూనియర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉండేవాడు. గురువారం ఉదయం ఎంతసేపటికీ గది తలుపులు తెరవకపోవడంతో హాస్టల్ సిబ్బంది అనుమానం వచ్చి గది తలుపులు పగులగొట్టగా మంజునాథ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే వారు అతడిని కిందికి దించి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్‌ఐ గురునాథ్ తెలిపారు.

అప్పుల బాధతో మరొకరు..

కిలార్లహళ్లికి చెందిన భీమప్ప(62) అనే రైతు అప్పుల బాధతో ఉరేసుకుని గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. పంటల కోసం చేసిన అప్పులు తీరుస్తానా లేదోనన్న బెంగతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ గురునాథ్ తెలిపారు.

'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం



హిందూపురం: ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న దృశ్యం



లబ్ధిదారులకు ధ్రువపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



సోమందేపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

హిందూపురం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రోజుల వ్యవధిలోనే సమస్యలు పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. గురువారం పట్టణంలోని 21, 32, 34, 35, 36, 37, 38, 42వ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించగా చైర్‌పర్సన్‌తో పాటు కమిషనర్ ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ హసీనా సుల్తానా, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలు ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. సమస్యను మీ వలంటీర్లకు, గృహ సారథులకు తెలియజేస్తే పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దన జయరాములు, మణి, మారుతీరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్‌రెడ్డి, నౌషాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాము, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని పులమతి గ్రామ సచివాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. లబ్ధిదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎంఐపీ పీడీ సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, సర్పంచ్‌లు అశ్వత్తనారాయణ, మంజునాథ్, మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రావు, రమేష్ రెడ్డి, కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: కాకి సచివాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ లక్ష్మమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేకాధికారి మురళీమోహన్‌రావు, ఎంపీడీఓ కల్లుమడి ఆజాద్ 293 మందికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, వైస్ సర్పంచ్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు యర్రగుంటప్ప, లోకేష్, బసవరాజు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' ప్రజలకు వరం

గుడిబండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఓ వరమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. రాళ్ళపల్లి గ్రామ పంచాయతీలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గత నెల 23 నుంచి 27 వరకు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారని, వాటిని పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఈసందర్భంగా పలువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ నాగభూషణం, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్‌లు లక్ష్మీనారాయణ, యంజారేగౌడు, రంగస్వామి, ఎంపీటీసీ సురేష్, సచివాలయ కన్వీనర్ కె.శివకుమార్, పంచాయతీ కార్యదర్శి గోవిందప్ప పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని కె.శివరం, వలస గ్రామ సచివాలయాల పరిధిలోని బుధవారం సర్పంచులు మంజుల, నాగవేణి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ మునిస్వామి ఎంపీపీ ఈరన్న పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, తహసీల్దార్ రమేష్ బాబు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: ఆమిదాలగొంది, చందకచెర్లు గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా సచివాలయాల్లో పలువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రయాదవ్, ఎంఎల్ఓ రవితేజ, కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించడమే లక్ష్యం

సోమందేపల్లి: ప్రజల వద్దకు పాలన అందించే గొప్ప కార్యక్రమం జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులకు అవసరమైన ధ్రువపత్రాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్న వారు మళ్లీ జగనన్న పాలనను కోరుకుంటారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని.. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ, సర్పంచ్ గంగాదేవి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైస్ సర్పంచ్ వేణు, ఎంపీటీసీలు ఈశ్వరయ్య, సచివాలయ కన్వీనర్ ఇమామ్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: అర్హులకు వంద శాతం సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుట్టురు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 490 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డు, ఆదాయం, కమ్యూనిటీ, మరణ, జనన తదితర ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ హయాంలో అర్హులకు పథకాలు అందిస్తున్నామన్నారు. పారదర్శకంగా సేవలు అందించేందుకే సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు పథకాలు అందించేందుకు డబ్బులు వసూలు చేశాయన్నారు. టీడీపీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రస్తుతం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివశంకరప్ప, తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీపీ గీత, జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ నిర్మల, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, నారాయణస్వామి, కొండలరాయుడు, రిజ్వాన్, వైస్ సర్పంచ్ గోవిందురెడ్డి, గంగాధర్, బషీర్, సచివాలయాల కన్వీనర్లు మహేంద్ర, బాబు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని శాసనకోటలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో 1,070 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌రావు, ఎంపీడీఓ సరస్వతి, సర్పంచ్ దేశాయి మాలతీ, మండల సచివాలయ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనరసింహం, ఎంపీటీసీ బెస్త నాగజ్యోతి, గ్రామస్తులు నరసింహారెడ్డి, బాలాజీ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలోని సచివాలయం–1, సచివాలయం–2 పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పి రవిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ విప్లవం



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

గుడిబండ: నవరత్నాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవం తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. గురువారం మీరజ్జనపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల,మత, రాజకీయాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులకు కూడా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇటువంటి ముఖ్యమంత్రి పాలన చిరకాలం కొనసాగేలా దీవించాలని కోరారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, డైరెక్టర్ నాగన్న, ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, ఎంపీడీఓ రామారావు, సర్పంచ్‌లు యంజారేగౌడు, రంగస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ రవి, ఎంపీటీసీ రాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు పాండు, రమేష్, నాయకులు గిరిధర్, గుప్త, రామచంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం విక్రేత అరెస్ట్

అగళి: దొక్కలపల్లిలో సిద్దగంగమ్మ కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా గురువారం అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆమె నుంచి 100 రాజా ప్యాకెట్లు 20 ఓల్డ్ టవరెన్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ లావణ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చిలమత్తూరు: మండలంలోని 44వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్ రక్షా అకాడమీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మదిరేపల్లికి చెందిన వడ్డి తిప్పన్నకు తీవ్ర గాయాలయ్యాయి. గురువారం ఆయన బాగేపల్లి వైపు టీవీఎస్ ఎక్సెల్‌లో వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన అతడిని తొలుత బాగేపల్లి ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగళూరు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా సాగుదాం



చౌళూరులో రామకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళర్పిస్తున్న వేణురెడ్డి, బాబురెడ్డి, మధుమతి



నవీన్‌నిశ్చల్‌ను కలసిన వేణురెడ్డి

హిందూపురం: హిందూపురంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని నియోజకవర్గ సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి పార్టీ ముఖ్య నేతలైన ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్, చౌళూరు మధుమతిరెడ్డి తదితరులను కోరారు. ఆయన గురువారం నాయకుల ఇళ్లకు వెళ్లి మద్దతు కోరారు. దివంగత నేత వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పెనుగొండ మాజీ సమన్వయకర్త బాబూరెడ్డితో కలసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు పార్టీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డితో సమావేశమయ్యారు. అలాగే ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్‌ను కలిశారు. అందరం కలిసికట్టుగా పురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని వేణురెడ్డి కోరారు. అంతకుముందు పట్టణంలోని అంబేడ్కర్ భవన్ వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు..అనంతరం పట్టణంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, శ్రీరామరెడ్డి, ఆనందరెడ్డి, కెకె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండుమల అవినీతి చరిత్ర ప్రజలకు తెలుసు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మడకశిర: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అవినీతి చరిత్ర బాగా తెలుసని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలతో ఓట్లు వేయించుకుని ప్రజాప్రతినిధి అయ్యారని, నీవు ఎప్పుడైనా ప్రజలతో ఓట్లు వేయించుకుని గెలిచి ప్రజాప్రతినిధి అయ్యావా? అని ప్రశ్నించారు. గురువారం ఆర్అండ్‌బీ బంగ్లాలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, బోయ, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, తదితరులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే తిప్పేస్వామిని విమర్శించే నైతిక హక్కు గుండుమలకు లేదన్నారు. భూకబ్జాదారు, దోపిడీదారు ఎమ్మెల్యేని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గుండుమల మడకశిరలో రోడ్ల విస్తరణ పనులను నాసిరకంగా చేసి ప్రభుత్వ సొమ్మును దోచుకున్నమాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మడకశిరలోని రోడ్లకు ఈదుస్థితి రావడానికి కారణం నీవు కాదా అని ధ్వజమెత్తారు. టీడీపీ ఇన్‌చార్జ్ పదవిని దళితుడి నుంచి లాక్కొని దళిత ద్రోహిగా మిగిలావని ఆరోపించారు. టీడీపీలో అధికారంలో ఉన్నప్పుడు నీవు చేసిన ఘన కార్యాలను ప్రజలు కథలుగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాజకీయంగా ఎమ్మెల్యే దళితులను ప్రోత్సహిస్తున్నారనే విషయాన్ని తెలుసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి పనులను చేపడితే, టీడీపీ హయాంలో నీవు దోచుకున్నావని విమర్శించారు. అక్రమంగా నడుపుతున్న నీ క్వారీలను ఎమ్మెల్యే బంద్ చేయించడంతోనే విమర్శలు చేస్తున్నావని ధ్వజమెత్తారు. కౌన్సిలర్లు నాగేంద్ర, అన్సర్, జేసీఎస్ కన్వీనర్ ఈశ్వర్, స్థానిక నాయకులు జయరాజు, మంజునాథ్, అంజలి, గోపి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

రొళ్ల: ఎమ్మెల్యే తిప్పేస్వామిపై మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, ఎంపీటీసీ సౌమ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు విలేకరులతో మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టాయని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేస్తున్న ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. సర్పంచ్ నరసింహప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర, యర్రగుంటప్ప, మహంతేష్, ఆనంద్‌నాయక్, తిప్పేస్వామి, తిప్పేమల్లప్ప, బసవరాజు, అప్సర్, దేవదాస్, యంజారప్ప పాల్గొన్నారు.

గుడిబండ: మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దళిత ద్రోహి అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి దళిత ద్రోహి అని గుండుమల చేసిన వాఖ్యలను వారు ఖండించారు. ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీ, మాజీ ఎమ్మెల్యే ఈరన్నను కాదని నువ్వు ఎందుకు నియోజకవర్గం ఇన్‌చార్జ్ బాధ్యలు తీసుకున్నావని ప్రశ్నించారు. ఎంపీపీ రాధమ్మ, సర్పంచులు యంజారేగౌడు, రంగస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: డాక్టర్ తిప్పేస్వామి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ఎంపీపీ ఈరన్న, వైస్.ఎంపీపీ క్రిష్ణమూర్తి, నాయకులు పిఆర్.నరసింహమూర్తి, త్రిలోక్‌నాథ్ ధ్వజమెత్తారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. మండలానికి 4 ఏళ్లలో రూ.130 కోట్లు అందించారన్నారు. సొసైటీ అధ్యక్షుడు చిక్కన్న, నాయకులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

హిందూపురం: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వైఎస్సార్‌సీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. గురువారం జగ్జీవన్ రామ్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగం బలహీన వర్గాలకు కల్పించిన హక్కుల అమలు కోసం జీవితాంతం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని అన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు శివ, ఆసీఫ్, రామచంద్ర, పరుశురామ్, నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, దాదాపీర్, నాగరాజు, మహేష్, హబీబ్, రామ్మూర్తి, సమీవుల్లా, నవీన్ పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

మడకశిర: పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, కౌన్సిలర్లు నాగేంద్ర, అన్సర్, జేసీఎస్ కన్వీనర్ ఈశ్వర్, స్థానిక నాయకులు జయరాజు, అంజలి, మంజునాథ్, గోపి,రాజశేఖర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా డీహెచ్‌పీఎస్ కార్యాలయంలో డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు హనుమంతు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు శివ, వెంకటేశ్, శంకర్ పాల్గొన్నారు.

పెనుకొండ: జగజ్జీవన్ రాం సేవలు మరువలేనివని శ్రీసత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం బాబూజగజ్జీవన్ రాం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మెన్లు నందిని, లోకేష్, సునీల్, ఎంపీపీ గీత, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌రెడ్డి, మండల అగ్రి కమిటీ చైర్మన్ కొండలరాయుడు, వైశాలి జయప్ప పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

హిందూపురం: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన రాజుకు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ రూ.20 వేలు నగదు అందజేశారు..రాజు కుమారుడి లివర్ మార్పిడికయ్యే వైద్య ఖర్చులకు గురువారం ఆయన ఆర్థికసాయం అందజేశారు.

మట్టి తరలింపు విషయంలో గొడవ

హిందూపురం అర్బన్: హిందూపురం పట్టణంలోని దండు రోడ్డులో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రామిరెడ్డికి సంబంధించిన స్థలం ఉంది. అదే రహదారిలో బాలిరెడ్డిపల్లి నరసింహస్వామి ఆలయానికి దారి ఉంది. ఏకాదశి సందర్భంగా గుంతలు పడిన రోడ్డుకు మట్టిని తరలించారు. కానిస్టేబుల్ స్థలం దిగుడుగా ఉండటంతో రోడ్డుకు తోలిన మట్టిని తరలించేందుకు ముద్దిరెడ్డిపల్లి, బాలిరెడ్డిపల్లి గ్రామస్తులు ప్రయత్నించారు. ఈక్రమంలో గ్రామస్తులు, కానిస్టేబుల్‌కు మధ్య గొడవ చోటు చేసుకోవడంతో వెంటనే పోలీసులను పంపి వారిని అక్కడి నుంచి పంపివేసినట్లు సీఐ ఈరన్న తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు ముద్దిరెడ్డిపల్లివాసులు వచ్చి జరిగిన విషయం తెలుపడంతో కానిస్టేబుల్‌ను అటువైపు వెళ్లవద్దని సూచించామన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు కీలకం

పరిగి: దేశ సేవలో ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు కీలకమని కొడిగెనహళ్లి ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్ మురళీధర్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో ఎన్‌సీసీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు ఎన్‌సీసీకి ఎంపికై నట్లు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు 10 ఆంధ్ర ఎన్‌సీసీ ఆఫీసర్ ఈశ్వర్‌రావు, నావల్ సీటీఓ నాగమోహన్ పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యత పరిశీలన

పెనుకొండ రూరల్: పెనుకొండ పరిసర ప్రాంతాల్లో ఇటీవల నిర్మించిన రోడ్డు నాణ్యత పనులను విజయవాడకు చెందిన క్వాలిటీ సెల్ చీఫ్ ఇంజినీర్ రమేష్ కుమార్, క్వాలిటీ సెల్ ఎస్ఈ శివకుమార్, ఈఈ సుధారాణి బృందం గురువారం పరిశీలించారు. పెనుకొండ నుంచి మడకశిరకు వెళ్లే రహదారి 6వ కిలోమీటరు రాయి నుంచి 12 కిలోమీటరు రాయి వరకూ రోడ్డు లోతు, వెడల్పును పరిశీలించారు. కార్యక్రమంలో జేఈ వెంకటేష్ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ప్రశ్నపత్రాలను తెలుగు,ఇంగ్లిష్‌లో ఇవ్వాలి

మడకశిర: ఎస్కేయూ పరిధిలో జరిగే డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ప్రశ్న పత్రాలను తెలుగు, ఇంగ్లిష్‌లో ముద్రించి ఇవ్వాలని గురువారం డిగ్రీ విద్యార్థులు సంబంధిత ఉన్నతాధికారులకు పంపిన వినతిపత్రంలో కోరారు. ఈసందర్భంగా డిగ్రీ విద్యార్థులు నందిని, పుష్పలత, రాధ, హర్షవర్ధన్, నాగరాజు, అంజనేయులు మాట్లాడుతూ ఈవిషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎస్కేయూ పరీక్షల విభాగం అధికారులు ప్రశ్నపత్రాలను ఇంగ్లిష్‌లో మాత్రమే ముద్రించి ఇస్తున్నారని తెలిపారు.

డెంగీ నివారణపై ర్యాలీ

లేపాక్షి: స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం తిరుమలదేవరపల్లిలో డెంగీ నివారణ మాసోత్సవంపై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న మాట్లాడుతూ వర్షాకాలంలో విషజ్వరాలపై జాగ్రతలే తీసుకోవాలన్నారు. కార్యదర్శి రామాంజనేయులు, ఎంపీహెచ్‌ఈఓ సుదర్శన్‌బాబు, సూపర్‌వైజర్ గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, గోవిందరాజులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ

మడకశిర: రాష్ట్రంలోని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు హామీ ఇచ్చినట్లు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, హోం మంత్రి తానేటి వనిత, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కళలను కాపాడుకుందాం

పావగడ: ప్రాచీన కళలు కాపాడుకోవడం అందరి బాధ్యత ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎర్రిస్వామి అన్నారు. తాలూకా లోని రాజవంతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గడి అభివృద్ధి ప్రాధికార బెంగళూరు, శమి వృక్ష అభివృద్ధి సమితి, కన్నడ సంస్కృతి శాఖ తుమకూరు సంయుక్తంగా గురువారం గడి నాడు సాంస్కృతిక ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద కళాకారులు ప్రదర్శించిన జానపద గీతాలు, నృత్యాలు, సుగమ సంగీతం, చిలిపిలి బొమ్మ, గారడి బొమ్మ, కీలు గుర్రం, తత్వ పదాలు, బొమ్మల నృత్యం, భజన, హాస్య నాటకం ఆకట్టుకున్నాయి.

కుక్కలకు టీకాలు

పెనుకొండ: పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు నాగేంద్ర, జాహ్నవి పేర్కొన్నారు. పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జునోసిస్ డే నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ పెంపుడు జంతువులపై ఎంతో ప్రేమ ఉంటుందన్నారు. జంతువుల నుంచి మనుషులకు సోకే వ్యాధుల గురించి వివరించారు.